సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in ఫ్యాక్స్: 91 22 2266 0358

నవంబర్ 02, 2018

**సెక్షన్ 35ఎ రెడ్ విత్ సెక్షన్ 56, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (ఏఏసిఎస్) క్రింద ది కరాడ్ జనతా సహకారి బ్యాంక్ లిమిటెడ్, కరాడ్, మహారాష్ట్ర, పై ఆర్.బి.ఐ. ఆదేశాలు కొనసాగింపు**

కరాడ్, మహారాష్ట్ర లోని ది కరాడ్ జనతా సహకారి బ్యాంక్ లిమిటెడ్, ను నవంబర్ 07, 2017 వ తేదీన జారీ చేసిన ఆదేశాలను అనుసరించి నవంబర్ 09, 2017 తేదీ వ్యాపార లావాదేవీలు ముగిసినప్పటి నుండి ఆరు నెలలపాటు ఆర్.బి.ఐ. ఆదేశాల క్రింద ఉంచడం జరిగింది. పై అదేశాల వర్తింపు మే 03, 2018 తేదీ నాటి డైరెక్టివ్ DCBR.CO.AID/No.D-40/12.22.126/2017-18 ద్వారా మరో ఆరు నెలలు అంటే నవంబర్ 09, 2018 వరకు పొడిగింపబడింది.

పైన పేర్కొన్న డైరెక్టివ్ లోని అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులలో ఎటువంటిమార్పు లేదు.
ఇందుమూలంగా, ప్రజల సమాచారం కోసం, భారతీయ రిజర్వు బ్యాంకు - బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సబ్-సెక్షన్ (1) సెక్షన్ 35 ఎ, రెడ్ విత్ సెక్షన్ 56 (కోఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) ప్రకారం - తమకు దఖలుపరచబడిన ఆధికారాలతో పై పెర్కొన్మ బ్యాంక్ కు నవంబర్ 07, 2017 తేదీన జారీ చేసిన ఈ డైరెక్టివ్ DCBS.CO.BSD.I/D-4/12/22.126/2017-18 వర్తింపు మే 03, 2018 డైరెక్టివ్ ద్వారా పొడిగింపబడి, మరో నాలుగు నెలల పాటు అంటే నవంబర్ 10, 2018 నుండి మార్చి 09, 2019 వ తేదీ వరకు, తేదీ మార్చి 03, 2018 నాటి డైరెక్టివ్ ద్వారా సమీక్షకు లోబడి, వర్తిస్తుందని తెలియపరుస్తున్నారు.

ప్రజల పరిశీలనార్థం గడువు పొడిగింపు డైరెక్టివ్ నం.DCBS.CO.AID/No.D-17/12.22.126/2018-19 అక్టోబర్ 30, 2018 తేదీ నకలును బ్యాంక్ పరిసరాలలో ప్రదర్శించటం జరుగుతుంది.
భారతీయ రిజర్వు బ్యాంకు చే జారీ చేయబడిన పై ఆదేశాలు మరియు మార్పుల ననుసరించి పైన పేర్కొన్న బ్యాంక్ యొక్క ఆర్థిక పరిస్థితి చెప్పుకోదగిన విధంగా మెరుగుపడిందని రిజర్వు బ్యాంకు సంతృప్తిచెందిందని భావిస్తున్నట్లుగా పరిగణించరాదు.

అజిత్ ప్రసాద్
అసిస్టెంట్ అడ్వైజర్

ప్రెస్ రిలీజ్: 2018-2019/1040